




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 5 మే 2025 - పేజీలు 8


# ఏ తిండీ.. నమ్మలేమండి..?



రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హెూటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతూనే ఏ ఏ పదార్థాలలో ఈ కల్తీ జరుగుతుందో ఇటీవల రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైంది గుంటూరు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హెూటల్స్, టిఫిన్ బళ్ళు బజ్జి, ఇతర రకాల స్నాక్స్ విక్రయించే బళ్ళు, వారు వాడే నూనెలు, పదార్థాలు దాదాపు 60 నుంచి 70 శాతం కల్తీ ఉంటుందా అని చెబుతున్నారు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ, తీపి పదార్థాలు, హెూటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకూ అన్నింటిలోనూ

- **నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేసిన అధికారులు**
- **సిబ్బంది కొరత తీవ్రం**
- **రోడ్డు ప్రక్క బండ్లపై యదేచ్ఛగా కల్తీ పదార్థాలు విక్రయం**
- **తుస్సుమంటున్న తనిఖీలు**
- **తూతూ మంత్రంగా కేసులు నమోదు**

నాణ్యత ప్రమాణాలు తీసి కట్టుగా మారాయని తెలుస్తోంది. ఫుడ్ కంట్రోల్ విభాగం అధికారులు దాడులు చేసి పట్టుకున్నా వదిలేస్తున్న సంఘటనలు గుంటూరు జిల్లాలో అనేకం ఉన్నాయి. కల్తీ నిరోధక చట్టం కింద నమోదు చేసినా నిందితులు శిక్షణ పడకుండా తప్పించుకుంటున్నారు. ఆహార పరిరక్షణాధికారులు **మిగతా 3వ పేజీలో**



**రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హెూటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడవుతోంది. వెన్న, నెయ్యి, పాల ఉత్పత్తుల్లో 26 శాతం నాసిరకంగా ఉన్నాయని వెల్లదవుతోంది. తాజాగా హెూటల్ తిండిలో 22 శాతం హానికర పదార్థాలు ఉన్నాయని తేల్చారు. దీంతోపాటు పండ్లు, నూనెలు, పప్పుల్లోనూ ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. ఈ విషయం ఆహార పరిరక్షణ నమూనాల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. పేరున్న రెస్టారెంట్లో బిర్యానీ తింటున్నారా? అది రుచికరంగా ఉండేందుకు కొన్ని రసాయనాలు కలిపి ఉండొచ్చు!ఐస్‌క్రీమ్‌ను చూడగానే తినకుండా ఉండలేకపోతున్నారా? ఐస్ క్రీమ్ లో వాడే పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు దాగిఉండొచ్చు! రోడ్డు పక్కన బండిలో వేగుతున్న మిర్చీ బజ్జీలను చూడగానేనోరూరుతోందా? జాగ్రత్త.. ఆ నూనె నాణ్యత ప్రశ్నార్థకమే! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..**

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

## రియల్ రంగానికి ప్రభుత్వ సహకారం



**గుంటూరు, మేజర్ న్యూస్**

- **గత ప్రభుత్వ నిర్వాకంతో రియల్ రంగం కుదేలు**
- **గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

అమరావతితోపాటు గుంటూరు నగర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా, భవన నిర్మాణాలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ప్రభుత్వం అందిస్తున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని కాకాని రోడ్డులోని కాళికా అమ్మవారి గుడి ఎదురు ఆదివారం ఏర్పాటు చేసిన శాలిని మెడ్ సిటీ బ్రోచర్ ను జనచైతన్య ప్రాపర్టీస్ చైర్మన్ మాదాల చైతన్య, శాలిని డెవలపర్స్ యాజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకంతో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగాలు కుదేలై వేల మంది రోడ్డునపడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రియల్ రంగానికి జీవం వచ్చిందన్నారు.

## పోలేరమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి టౌన్ లోని "శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయం"లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మ పోతురాజు స్వామి శ్రీ జయ దుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించడం ఎక్కడ ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ప్రజల సుఖశాంతుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ శ్రీనివాసరావు, బెల్లంకొండ బద్రి, పగడాల భాస్కరరావు, అక్కినపల్లి బాలయ్య, కూరాకుల నాగేశ్వరరావు, నర్రా పుల్లయ్య , సొసైటీ నారాయణ, కొప్పుల గిరి, చింతపల్లె ఎలిశెట్టి అప్పారావు, మునగా నిమ్మయ్య, షేక్ వలి, నాయబ్ అబ్దుల్లా, చికెన్ జానీ భాష, చిలుముల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యరపతినేని నిఖిల్



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మార్కెట్ యార్డ్ ఎదురు నూతనంగా ఏర్పాటు చేసిన "సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తనయుడు యువ నాయకుడు యరపతినేని నిఖిల్ ఆదివారం పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి కాఫీ షాప్ ను ప్రారంభించారు. వెంకటేష్ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ బద్రి, సొసైటీ నారాయణ, నర్రా పుల్లయ్య , ఐనాల శ్రీరాములు , వేముల తిరుమల కుమార్ , అక్కినపల్లి బాలయ్య, చిలుముల దుర్గారావు, తోట వెంకటేశ్వర్లు, చికెన్ జానీ భాష, నాయబ్ అబ్దుల్లా, మామిడి చంద్రశేఖర రావు, పవన్, అమర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి అమ్మవారు దేవాలయంలో ఆదివారం రోజు న అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన లక్ష్మీ నవగ్రహ చండీ హెూమాలు విశేషమైన పూజలు గ్రామ పౌరోహితులు జానపాటి సీతారామశర్మ నిర్వహించారు దేవాలయం ప్రతిష్ఠించి ఆదివారంకి సంవత్సరం అయినా సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు దేవాలయం కమిటీ సభ్యులు అన్నప్రసాదం నిర్వహించారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశం

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం ఆదివారం అరండల్ పేట ఒకటో లైన్ లోని ఒక హెూటల్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ వ్యవస్థాపకులు సుభాని నాయకత్వం వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఉల్లి సాంబశివరావు తదితర రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అసోసియేషన్ లో ఉండి, కొద్దికాలం వివిధ పదవులు అనుభవించి తదుపరి మరో అసోసియేషన్ లోకి వెళ్లి, ఈ అసోసియేషన్ పై ఆరోపణలు చేస్తున్న వ్యక్తుల మాటలు నమ్మవద్దని సమావేశపరంగా మెకానిక్స్ మిత్రులకు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ నుండి వెళ్లిన కొంతమంది కావాలనే అసోసియేషన్ ను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం మెకానిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందని మీకు ఆ పదవులు ఇప్పిస్తాం ఈ పదవులు ఇప్పిస్తాం అంటూ మభ్య పెడుతున్నారని నాయకులు ఆరోపించారు. నవ్యాంధ్ర టూవీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్ల ఎవరు ఎలాంటి ఆరోపణలు చేసిన అవి సత్య దూరమని నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజులలో అసోసియేషన్ బలోపేతానికి సమగ్ర చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వెల్లడించారు. విజయవాడ వరదల సమయంలో అసోసియేషన్ పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకులు కే శౌరి, అన్వర్ భాష, అశోక్, ముస్తఫా, సిలార్, రఫీ, వెంకటేశ్వర్లు, చందు భవాని శంకర్, ఎస్. అహ్మద్, నూర్, హెూండా శ్రీను, బాజీ, పి శ్రీను, గోపాల్, సురేష్, రెడ్డి ,సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శిరిగిరిపాడులో ఉద్రిక్తతల నేపథ్యంలో భారీ కార్డన్ సెర్చ్





- గుర్తింపు లేని 21 బైకులు, ఆయుధాలు, రాళ్లు, కారం నీటి బాటిల్లు స్వాధీనం.
- గురజాల డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు భారీ తనిఖీలు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన శిరిగిరిపాడు గ్రామంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన గుంపుల మధ్య ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. శనివారం ఉదయం గ్రామంలో భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించి అనేక అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకుంది. ఈ ఆపరేషన్ను గురజాల డీఎస్పీ ఆధ్వర్యంలో గురజాల సర్కిల్‌కు చెందిన అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది నిర్వహించారు. గ్రామంలోని అనేక వీధుల్లో ఇంటింటి తనిఖీలు చేపట్టి ధ్రువీకరణ లేని 21 మోటార్ సైకిళ్ల, అదేవిధంగా కత్తులు, గొడ్డళ్లు, ఇనుప రాడ్లు, గడ్డ పలుగులు, కర్రలు, దాడులకు ఉపయోగించే విధంగా సిద్ధం చేసిన కారం నీటితో నింపిన బాటిల్లు, బడిసెలు, గోతాలలో నింపిన రాళ్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు.**

తనిఖీల అనంతరం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లతో గ్రామ వాతావరణం నియంత్రితంగా ఉంది. శాంతిభద్రతలను విసిగించే ప్రయత్నాలు చేసిన ఏ వ్యక్తినీ సడలింపు లేకుండా కఠినంగా శిక్షిస్తామని డీఎస్పీ హెచ్చరించారు.

**ప్రజలకు డీఎస్పీ విజ్ఞప్తి..!**

ప్రజలు శాంతియుతంగా ఉండాలని, గ్రామంలోని ఏదైనా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గురజాల డీఎస్పీ పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి నిలబడేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని, రాజకీయాల పేరుతో రక్తపాతం తలపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పోలీస్ స్టేషన్ లో సిఐలు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శావల్యాపురం మండలంలో పెన్షన్ల తొలగింపు అవాస్తవం : టిడిపి



**శావల్యాపురం మేజర్ న్యూస్ :** శావల్యాపురం మండలంలో పెన్షన్ల తొలగింపు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారం అవాస్తవమని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, విశ్వనాథం, టిడిపి నాయకులు ఆదివారం ఖండించారు. పెన్షన్లు తొలగించారంటూ వైసీపీ నాయకులు ఎంపీడీవో కార్యాలయం వద్ద చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. కొత్తలూరు గ్రామంలో 30 పెన్షన్లు తొలగించారని చెప్పడం పచ్చి అబద్ధమని, 5 వికలాంగుల పెన్షన్ల పై విచారణ జరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో అనర్హులు ఉన్నారని ప్రభుత్వం చేస్తున్న విచారణలో భాగంగా మండలం మొత్తం 489 పెన్షన్ లపై విచారించడం జరిగిందని, దానిలో 94 పెన్షన్లను జిజిహెచ్ నుండి వచ్చిన వైద్య అధికారులు పెండింగ్లో పెట్టి విచారిస్తున్నట్లు తెలిపారు. పొట్లూరు, పిచికల పాలెం, కొత్తలూరు మొత్తం 15 పంచాయతీల్లో పెన్షన్ తొలగించారని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. పేదల పెన్నిధి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పెన్షన్లు తొలగింపు అనేది సహించదని, ఇప్పటివరకు ఒక్క పెన్షన్ కూడా తొలగించడం జరగలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హులైన అమాయకులకు పార్టీని ఆపాదించి పెన్షన్లు, 18000 చేయూత పథకం తొలగించడం ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడింది వైసిపి నాయకులని వారు గుర్తు చేశారు. పెన్షన్లు తొలగింపు అంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేయటం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎర్ర మాస్ కోటేశ్వరరావు, గద్దె మస్తాన్ రావు, బోడిపుండి నాగేశ్వరరావు, వెంకట్ నారాయణ, సాదినేని కృష్ణ, పారా చౌదరి, మురళి, టిడిపి నాయకులు..

# పెనుగాలులకు నేల వాలిన అరటి తోటలు

- మొదళ్లు కదిలిపోయిన మునగ తోటలు
- సుమారు రూ. 4 కోట్ల పంట నష్టం



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** అకస్మాత్తుగా మారిన వాతావరణం కారణంగా పెద్ద ఎత్తున వీచిన పెనుగా లులకు రాజధానిలో భాగమైన ఉండవల్లి పెనుమాకలో అరటి, మునగ వేసిన రైతులు సుమారు నాలుగు కోట్ల రూపాయల పంటలను నష్టపోయారు. పెద్ద ఎత్తున వీచిన గాలులకు అరటి చెట్లు మొత్తం నేల వాలాయి. దీంతో అరటి గెలలు కూడా పాడైపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అరటి చెట్లుకు సపోర్టుగా కట్టిన బొంగులు కూడా విరిగిపోయాయంటే గాలి దుమారం ఎంత పెద్ద ఎత్తున ఉంది అర్థం చేసుకోవచ్చు. రెండు గ్రామాల్లో కలిపి ఈ సంవత్సరం సుమారు 700 ఎకరాల్లో రైతులు అరటి పంట సాగు చేశారు. 400 ఎకరాల్లో ఇప్పటికే రైతులు పంటను మార్కెట్కు చేర్చి లబ్ధి పొందారు. 300 ఎకరాల రైతులు శనివారం వీచిన పెనుగాలుల వల్ల ఎకరానికి లక్ష రూపా యలు చొప్పున నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఎకరాల్లో వేసిన మునగ పంట దెబ్బతింది. ము నగ చెట్టు మొదలు కదిలి పక్కకు ఒరిగిపోయాయి. ఎకరానికి 30 వేల రూపాయలు నష్టంనేనే పాల్గొన్నారు.

# సమాజ సేవ దేవుని వరం : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అంజుమన్-ఏ-ఇస్లామియా కమిటీ, ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో పేద ముస్లింల పిల్లలకు ఉచితంగా ఖత్నా నిర్వహించడం అదృష్టమని, సమాజ సేవ దేవుని వరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని అంజుమన్-ఏ-ఇస్లామియా స్కూల్లో పేద పిల్లలకు ఉచితంగా ఖత్నా మరియు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన 350 మంది చిన్నారులకు ఖత్నా నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులకు ఉచితంగా భోజనవసతితోపాటు రవాణా ఖర్చులు సైతం అందించారని, ఇది గొప్ప



కార్యక్రమమని చెప్పారు. తొలుత పౌష్టికాహారానికి సంబంధించిన ప్యాకెట్లు, మందులు పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆరిఫ్, రౌఫ్, సలీం, రెహమాన్, షౌకత్, జిలాని, ముస్లిం యూత్ అసోసియేషన్ మిటీ సభ్యులు తదితులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా సాగిన ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి జాతీయ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం నాలుగో రోజుకు ఈ పోటీలు ఆహ్లాదకరంగా సాగుతున్నాయి. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజల తరలివస్తున్నారు. ఆదివారం జరిగిన ఈ రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన సాయంత్రం 5.గం. లకు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం క్వారీ వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గుంటూరు తూర్పు శాసనసభ్యులు నసీర్ అహ్మద్ పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పలురు తెదేపా నాయకులు, మండల స్థాయి నాయకులులి పాల్గొన్నారు.



# ఘనంగా సినీ దర్శకుడు దాసరి జన్మదిన వేడుకలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలగ అభ్యుదయ సంఘం ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు జన్మదిన వేడుక సందర్భంగా ఆదివారం ఆయనకు నివాళులు అర్పించింది. తెలగ అభ్యుదయ సంఘం నాయకుడు బాలిశెట్టి విజయ్కుమార్ కాపు హాస్టల్లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, దాసరి నారాయణరావు 150కు పైగా చిత్రాలను దర్శకత్వం వహించడంతో పాటు 55 సినిమాలను నిర్మించారని తెలిపారు. ఆయన తెలుగు తల్లి పార్టీని ప్రారంభించారు, ఉదయం వార్తాపత్రికను స్థాపించారు. 18,000కు పైగా సంఘాలు తమ పేరుతో ఉండే దర్శకుడు మరొకరు లేరని తెలిపారు. అలాగే ఆయన 16 నంది అవార్డులు గెలుచుకున్నారు. ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య అవార్డును కూడా అందుకున్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్లో కాపు సంఘాన్ని ఏకతాటిపైకి తేల్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. కేంద్ర మంత్రిగా కూడా పని చేశారు. దాసరి నారాయణరావు కాపు సామాజిక వర్గానికి చెందినవారని తెలగ అభ్యుదయ సంఘం గర్వంగా తెలియజేస్తోంది.



## విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన మేయర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని జె కే సి కాలేజ్ రోడ్ లో ఉన్న మౌర్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు సెంటన్నియల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మౌర్య సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) పాల్గొన్నారు. 5 మంది విభిన్న ప్రతిభావంతులకు 5 ట్రై సైకిల్స్ (మూడు చక్రాల ) పంపిణి చేశారు. అనంతరం మేయర్ రవీంద్ర (నాని ) ని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో స్థానిక 42 వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ , సరిపూడి అనిల్ ,వంశీ , తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే యరపతినేని

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి టౌన్ లోని ఎండిఓ ఆఫీస్ వద్ద రాష్ట్ర బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్లు సంయుక్తంగా మహిళలకోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ ఉచిత శిక్షణా (టైలరింగ్) కార్యక్రమాన్ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కూటమి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని చెప్పారు. మహిళల జీవనోపాధిని మెరుగుపరచడం ద్వారా వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు అనేక సంక్షేమ పథకాలను చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఏ తిండీ.. నమ్మలేమండి!

(మొదటి పేజీ తరువాయి)



ఏప్రిల్-2021 నుంచి మార్చి-2022 వరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా వేర్వేరు నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించగా.. ఇందులో దాదాపు 10% పదార్థాలు హానికరం, నాసిరకం, నకిలీవని వెల్లడైంది. వీటిలో దాదాపు 4 శాతం నమూనాలను హానికరమైనవిగా గుర్తించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని ఆహారాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అప్పటికప్పుడు కనిపించే జీర్ణకోశ సమస్యలే కాకుండా.. దీర్ఘకాలంలో క్యాన్సర్‌వంటిప్రమాదకరమైన వ్యాధుల బారినపడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సిబ్బంది కొరతే అసలు కారణం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. గ్రామీణ ప్రాంతంలో ప్రతి లక్ష మంది జనాభాకు ఒక ఆహార పరిరక్షణాధికారి, పట్టణ, నగర ప్రాంతాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక అధికారి ఉండాలి. అయితే రాష్ట్రంలో 'ఆహార పరిరక్షణాధికారుల (ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్) పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. దీంతో ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన నమూనాల సేకరణ, ప్రయోగశాలల్లో పరీక్షలు, నిత్యం పర్యవేక్షణ తదితర ప్రక్రియలుతూతూమంత్రంగా కొనసాగుతున్నాయనే విమర్శలున్నాయి. ఇటీవల 2020-21 సంవత్సరానికి ఆహార పరిరక్షణ నాణ్యత ప్రమాణాల సంస్థ కొన్ని లెక్కలను (ఎఫ్ఎస్ఎస్ఏఐ) విడుదల చేయగా.. ఇందులో మానవ వనరులు, సమాచార సేకరణ కేటగిరీలో రాష్ట్రంలో అనేక జిల్లాలకు 20 మార్కులకు గాను ఏడ నుంచి ఎనిమిది మాత్రమే వచ్చినట్లు తెలిసింది. గుంటూరు జిల్లా ఈ విషయంలో బాగా వెనకబడిపోయింది. జిల్లాలో ఆహార పరిరక్షణాధికారి పర్యవేక్షణ కూడా లేరు. ఆహార పరిరక్షణ సంస్థ లోకొత్తగా కొంతమందిని నియమించడానికి ప్రభుత్వం అనుమతించినా.. ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఎన్ని నమూనాలు తీశారు? ఎన్నింటిని ల్యాబ్‌లకు పంపించారు? అనే అంశాలనూ మార్కుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మానవ వనరుల కొరత కారణంగా ఆ వేగం మందగించింది. ఈ అంశంలో 30 మార్కులకు గాను చాలా తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది..

**నిబంధనలు ఇలా**

రోడ్డు పక్కన మిర్చీ బజ్జీలు విక్రయించే బండ్లు మొదలుకొని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, నిల్వ ఆహార ఉత్పత్తులు, రెస్టారెంట్ల వరకూ అన్ని స్థాయుల్లోనూ ఆహార పరిరక్షణ అధికారులు క్రమం తప్పకుండా ఆహార నమూనాలను సేకరించి, వాటిని పరీక్షల కోసం పంపించాలి. ఇది జిల్లాలో ఎక్కడా జరిగిన దాఖలాలు కనిపించడం లేదు.ప్రమాణాలు లేనివి మూడు రకాలు: 1. హానికరం 2. నకిలీ (మిస్ బ్రాండెడ్) 3. నాసిరకం. ఈ మూడింటిపై కేసు నమోదు చేస్తారు. గతంలో కొన్ని కేసులు నమోదు చేసిన శిక్షణ పడినట్లుగా ఎక్కడా కనిపించవు. హానికరం, నాణ్యత లోపం, నకిలీ పలు రకాలుగా సాగుతోంది.

- వెన్న, నెయ్యి,ఐస్‌క్రీములు, ఇతర పాల ఉత్పత్తుల్లో 26.31 శాతం
- మాల్స్‌లో విక్రయించే నిల్వ పచ్చళ్లు, హొటళ్లలోని ఆహారాల్లో దాదాపు 22 శాతం నకిలీ ఉన్నట్లు తెలుస్తోంది.
- మిఠాయిలకు వినియోగించే పదార్థాల్లో 12.10 శాతం కల్తీ ఉన్నట్లు గుర్తించారు. పండ్లు, కూరగాయల ఉత్పత్తులు (ఉదా?? జామ్, జెల్లీస్) తదితరాల్లో 10.05 శాతం
- కేకులు, బిస్కెట్లు, బన్నులు, పఫ్‌లు, సమోసాలు, తదితర బేకరీ ఉత్పత్తుల్లో 9.5 శాతం ఉంది టీ, కాఫీ, కోకో, చికోరీ తదితర పొడుల్లో 8.73 శాతం
- పాలల్లో 8.23 శాతం
- చిప్స్ లాంటి నిల్వ పదార్థాల్లో 8 శాతం
- వంటల్లో వాడే నూనెలు, వనస్పతిలలో 7 శాతం
- ఉప్పులో 4.48 శాతం ఉన్నట్లు తెలుస్తోంది.
- గింజధాన్యాలు, వాటి ఉత్పత్తుల్లో 2 శాతం

సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసుల్లో 1.36 శాతం వీటికిసంబంధించిన పొడుల్లో 5.21 శాతం ఉంది. సుపారీ, పాన్ మసాలా, గుట్కా తినడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాగా.. ఈ ఉత్పత్తుల్లో 14.34 శాతం మరింత హానికరమైనవి ఉన్నట్లు గతంలోగుర్తించారు.

**అమెరికాలో ఇలా..**

అమెరికా ప్రభుత్వం ఆహార కోడ్ (కచ్చితమైన ప్రమాణాలు),పరిశుభ్రమైన, ప్రమాణాలతో కూడిన ఆహారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రతి రాష్ట్రంలో అక్కడి జనాభా మేరకు కనీసం రెండు నుంచి నాలుగు వరకు అత్యాధునిక ప్రయోగశాలలున్నాయి. హొటళ్లలో కలుషితానికి అక్కడి మేనేజర్లను బాధ్యులుగా చేస్తారు. ప్రమాణాల మేరకు ఆహారం లేకుంటే కఠినంగా శిక్షిస్తారు. తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు మాంసాహారం, శాకాహార నమూనాలను తీసుకుని.. అందు లో ఈ-కొలి బ్యాక్టీరియా, పరిమితికి మించిన లవణ లోహాలను పరీక్షిస్తారు. ఆహారాన్ని నిల్వ చేసేందుకు ఉపయోగించే ఐస్‌ను తాగునీటితో తయారు చేయాలి.

# వీరబ్రహ్మేంద్రుని సేవలో కుర్రి శివారెడ్డి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**



మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి పూల్ ప్లాజాలో స్కేటింగ్ కోర్టు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**

సత్తెనపల్లిలో పిఏం రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆర్ కె స్కేటింగ్ కోర్ట్‌ను శనివారం రాత్రి డిఎన్ఆర్ ఫౌండేషన్, పృథ్వి కన్స్ట్రక్షన్ నిర్వాహకుడు తెదేపా నాయకుడు దరువూరి నాగేశ్వర రావు ప్రారంభించారు. వేసవి సెలవులలో విద్యార్థులకు ఆటవీడుపుతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ఇటువంటి ఆటలు సుదూర ప్రాంతాలు, ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నేర్చుకొంటారని అటువంటిది మన పట్టణంలో స్కేటింగ్, స్విమ్మింగ్ అందుబాటులో రావటం చాలా సంతోషం అన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక యువత, విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్కేటింగ్ ఇంచార్జ్ ఖాజా, పూల్ ప్లాజా నిర్వాహకులు చంద్రశేఖర్, విజయ్ చందు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## "ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌గా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు"

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతికి చెందిన ప్రముఖ రేడియాలజిస్ట్, డాక్టర్ దగ్గు మాటి శ్రీహరిరావును రాష్ట్రంలో వైద్యుల వృత్తిపర నియంత్రణ, పర్యవేక్షణ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కు చైర్మన్ గా నియమించింది. గతంలో డాక్టర్ శ్రీహరి రావు కౌన్సిల్ కు ఉపాధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉంది . వైస్ చైర్మన్ గా డాక్టర్ గోగినేని సుజాతను నియమించింది. గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన కౌన్సిల్ సభ్యులు రాజీనామా చేయడంతో ప్రభుత్వం నూతన కార్యవర్గాన్ని నియమించింది. కౌన్సిల్ లో మొత్తం 23 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా ఇప్పటికీ కేవలం ఆరుగురు నామినేటెడ్ సభ్యులని మాత్రమే ప్రభుత్వంనియమించింది. 13 మంది సభ్యులను వైద్యులు ఎన్నుకోవలసి ఉంది. మరో నలుగురు ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా ఉంటారు. ఇప్పటివరకు కౌన్సిల్ సాధారణ కార్యకలాపాలను రిజిస్ట్రార్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఐ రమేష్, అన్ని తానే అయి నిర్వహించారు. సాధారణ రోజువారి కార్యక్రమాలు తప్ప, కౌన్సిల్ లేనందున స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవలసిన పనులేవి జరగలేదు. వైద్యుల రిజిస్ట్రేషన్ రెన్యువల్స్ లో క్రెడిట్ అవర్స్ ,మన రాష్ట్ర విద్యార్థులు విదేశాలలో వైద్య విద్య పూర్తి చేసి వచ్చిన వారి విషయంలో ,ముఖ్యంగా కరోనా సమయంలో తలెత్తిన బోధనా సమస్యలు , వారి ఇంటర్న్‌షిప్ తదితర అంశాలలో కౌన్సిల్ నిర్ణయాలు తీసుకోవలసి ఉంది .పక్క రాష్ట్రాలలో కౌన్సిల్ నిర్ణయాలు వేగంగా జరిగిపోతుంటే, మన రాష్ట్రంలో కౌన్సిల్ లేనందున ఆలస్యం అయిపోయాయి.

ఈ విషయంలో ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ,వారి తల్లిదండ్రుల ఆవేదన, ఆందోళన అంతా ఇంత కాదు. వారు అనేకమార్లు కౌన్సిల్ ముందు ఆందోళన చేయడం కూడా జరిగింది . కౌన్సిల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా చాలామంది పీజీ నీట్ పరీక్ష రాసేందుకు అర్హత కోల్పోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌన్సిల్ చైర్మన్ ,వైస్ చైర్మన్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

# శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

## మంత్రి లోకేష్ కుఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, కూటమి నాయకులు..

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునః ప్రతిష్ట మహోత్సవంలో మంగళగిరి నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనేందుకు మహంకాళి అమ్మవారి ఆలయమునకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి నాయకులు ఆలయ అధికారులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు .తదనంతరం ఆలయ పునః ప్రతిష్టను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు .అమ్మవారికి ప్రత్యేక సారే ,పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటమును తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని స్థానిక ప్రజలు గ్రామాలనుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్.పంచుమర్తి అనురాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నందం అబద్దయ్య,టిటిడి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షురాలు కే.సం నేని. శ్రీ అనిత, ఎంపీపీ షేక్ జబీన్, పసుపులేటి



శ్రీనివాసరావు, పసుపులేటి సాయి చైతన్య, గూడూరు వెంకటరావు, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, చిలువూరు మాణిక్యం యేళ్ళ జయలక్ష్మి పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, కొరిటాల సురేష్, కొండూరు ముత్తయ్య, ఉన్నం ఝాన్సీరాణి, యే మి నేని కోటేశ్వరరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కే.సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు..


# డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు జీవిత విశేషాలు

**గుంటూరు మేజర్ న్యూస్:**

తిరుపతిలో ప్రముఖ రేడియాలజిస్ట్ గా పేరుపొందిన డాక్టర్ శ్రీహరిరావు , దగ్గు మాటి సుబ్బారాయుడు, రవణమ్మ దంపతులకు నెల్లూరు జిల్లా, కావలిలో జన్మించారు .స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన ,కర్నూలు వైద్య కళాశాలలో ఎంబిబిఎస్, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో రేడియాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం స్థానిక స్విమ్స్ లో కొంతకాలం పనిచేసిన ఆయన తరువాత తిరుపతిలోనే స్వంతంగా డయాగ్నస్టిక్ రంగంలో ప్రవేశించారు. సేవా తత్పరులుగా గుర్తింపు పొందిన ఆయన కులాంతర వివాహం చేసుకొని సమాజానికి ఆదర్శప్రాయమయ్యారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా గుర్తింపు పొందిన, వైద్యుల వృత్తిపర సంస్థ అయిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ )లో డాక్టర్ శ్రీహరి రావు సభ్యత్వం పొంది ,తన నిబద్ధత, సేవా తత్పరత లతో సాధారణ సభ్యుడి స్థాయి నుండి అంచెలంచెలుగా జాతీయస్థాయికి ఎదిగారు. ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా పనిచేసిన ఆయన ,జాతీయస్థాయిలో ఐ ఎం ఏ ఉపాధ్యక్షులు స్థాయికి ఎదిగారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (ఆప్నా) లో కూడా రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందించారు. ఆయన ప్రస్తుతం ఆయన ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ కమిటీలో కీలక సభ్యునిగా వ్యవహరిస్తున్నారు. వచ్చే సంవత్సరానికి, రాష్ట్ర రేడియాలజీ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు. తిరుపతిలోని పలు స్వచ్ఛంద సంస్థల స్థాపనలో ప్రధాన పాత్ర పోషించారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర సేవాసమితికి చైర్మన్ గా, ఐఎంఏ తిరుమల శ్రీనివాస్ ట్రస్టులో సభ్యులుగా ముఖ్య భూమిక పోషిస్తున్నారు. అనేక ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను ఆయన అందుకున్నారు. 2017 -18 సంవత్సరపు ఐఎంఏ జాతీయ కమ్యూనిటీ సర్వీస్అవార్డును అందుకున్నారు. 2022లో జాతీయ స్థాయిలో వైద్యులకు ఇచ్చే డాక్టర్ ఎన్ .కె .ఎన్ సింహ అవార్డును ,2023లో బీహార్ రాష్ట్రం ఇచ్చే రాష్ట్రీయ సమాన్ అవార్డును ,మదర్ దే రిసా జాతీయ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రంలో ,దేశంలో ఐఎంఏలో ఏ హోదాలో పనిచేసిన ఆయన సేవా తత్పరత, ధృడ సంకల్పం పదవికే వన్నె తెచ్చాయి. అందుకుగుర్తింపుగా అనేకసార్లు రాష్ట్ర ,జాతీయ అధ్యక్షుల నుండి అప్రిసియేషన్ అవార్డులను, ప్రశంసా పత్రాలను అందుకున్నారు .కరోనా సమయంలోను ,కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఐఎంఏ చేపట్టిన క్షయ నిర్మూలన కార్యక్రమాలలోనూ ,హెచ్ఐవి వ్యాప్తి నిరోధక, అనీమియా నిర్మూలన కార్యక్రమంలోనూ ఐఎంఏ ద్వారా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలోను ఆయన చేసిన సేవలు మరువలేనివి. 1991లో ప్రాక్టీస్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు స్వతంత్రం గాను,లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ తదితర అంతర్జాతీయ సంస్థల ద్వారా 1500కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడంలో తోటి వైద్యులను ఒప్పించడంలో కృత కృత్యుల య్యారు. ఆయన లోని సేవా దృక్పథమే ఆయన ఎదుగుదలకు దోహదపడింది. డాక్టర్ శ్రీహరి రావు కు వైద్య విద్యారంగంలోను, ప్రైవేటు వైద్య రంగంలోను,రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలు, ,ప్రజల ఆరోగ్య విషయాల పైన పరిపూర్ణ అవగాహన ఉంది .ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన ఆయనకు, తన అపార అనుభవం దోహదపడు తుందని, రాష్ట్ర ప్రజలు, వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

# భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

మంగళగిరి మేజర్ న్యూస్: సగర భగీరథ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి గౌతమ్ బుద్ధా రోడ్డులో నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌతమ్ బుద్ధా రోడ్డులోని శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జై భగీరథ అంటూ స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు హెచ్చరిక**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

నరసరావుపేట రూరల్ సిఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ నందు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.పల్నాడు జిల్లా నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా,సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు నరసరావుపేట రూరల్ సీఐ పి.రామ కృష్ణ , నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ఎంవీ.చరణ్, ట్రాఫిక్ సిఐ సి హెచ్.లోకనాథం ఇన్స్పెక్టర్స్ వారి సిబ్బందితో నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ పరిది లోని జగనన్న కాలనీ, పరిసర ప్రాంతాలలో శనివారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నరసరావుపేట రూరల్ స్టేషన్ సిఐ పి.రామకృష్ణ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు జరుగు తాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పధార్ధాల విక్రయాలు మరియు వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని,శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్, డ్రైవ్ కార్య క్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని తెలియ జేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి తరచుగా కార్డన్ సెర్చ్ నిర్వహించడంతో పాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది.

నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ లింగమయ్య స్వామి పొంగళ్ళ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో శ్రీ లింగమయ్య స్వామివారి పొంగల్లా కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం నిదానంపాటి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నక్కా శ్రీనివాసరావు, ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి, సర్పంచ్ గాయత్రి లక్ష్మణ్, రెండేదులా వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మధిర వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ మధిర రామకృష్ణారెడ్డి,బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గొల్లమూరి వెంకట్రామిరెడ్డి, రామలింగారెడ్డి, రమేష్ బాబు, కిక్కురు రామిరెడ్డి, భాష, సుభాని, మల్లీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వరావు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక విద్యతో ఇహ, పరలోకాల సాఫల్యం


**-మన్సూరుద్దీన్ అహ్మద్ -ఘనంగా జామియా దారుల్ బిర్ మదర్సా వార్షికోత్సవం**




**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ధార్మిక విద్యతో మాత్రమే ఇహ, పరలోకాల సాఫల్యం కలుగుతుందని ఫజీలతుష్షేక్ మన్సూరుద్దీన్ ఆహ్మద్ అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నులకపేట సిద్ధీఖ్ నగర్ లోని జామియా దారుల్ బిర్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ (మదర్సా) 15వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మన్సూరుద్దీన్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్య రెండు రకాలు అని, వాటిలో ఒకటి ప్రాపంచిక విద్య అయితే మరొకటి ధార్మిక విద్య అన్నారు. కేవలం బ్రతుకుతెరువు కోసం ఆర్జించే విద్య స్వర్గ-నరకం గురించి గానీ, ఏకదైవారాధన గురించి గానీ తెలియపర్చదన్నారు. ధార్మిక విద్యను ఆర్జించడం ప్రతి ముస్లిం తప్పనిసరి విధి అని, ధార్మిక విద్య నేర్చుకున్న వారు శాశ్వత జీవితంలో ప్రవేశపెట్టి బడతారన్నారు. ధార్మిక విద్య ఒక వెలుగు వంటిదన్నారు. ఎందరో నేటి విద్యార్థులు సినిమాలు, గానాల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే తమ సంతానానికి ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య ను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు మన్సూరుద్దీన్ చేతుల మీదుగా ఖురాన్ -హదీస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్లా , షాహిద్, ముర్తుజా, ఇల్యాస్, ఫయాజ్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

## యాబైశాతం రాయితీతో దాణా



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

మండలంలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన పశువుల పెంపకం దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి యాభై శాతం రాయితీతో పోషకాలతో కూడిన దాణాను అందించనుంది. ఒక్కో దూడకు తొంభై రోజులకుగాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. 1100రూపాయల విలువైన 50 కేజీల బస్తాను కేవలం 555 రూపాయల కే అందించనుంది. పశుగ్రాసం కొరతను అధిగమించెందుకే ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరు నగర పాలక సంస్థలో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని ఆదివారం విడుదల చెసిన ప్రకటనలో తెలిపారు.

## శివాలయానికి స్టీల్ బల్లలు విరాళం



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ప్రాంగణములో అభిషేక మండపము క్యూల్కెనులలో శ్రీ స్వామి వారి అభిషేకము నిమిత్తం వేచియున్న సమయమున భక్తుల సౌకర్యార్థము క్యూల్కెనులో స్టీల్ బల్లలను భక్తులు కూర్చోనుటకు దాతల సహాకారముతో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనము, వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహాకారములు అందిచవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవత గంగమ్మ తల్లి పూజా కార్యక్రమాల్లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పట్టణంలోని గ్రామ దేవత గంగమ్మ తల్లి జన్మదిన తిరునాళ్ల మహొత్సవంలో గురజాల శాసనసభ్యులు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాసనసభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నందు పోలేరమ్మ తల్లి, మారెమ్మ తల్లి, పోతురాజు స్వామి, సంతాన నాగేంద్ర స్వామి, పంచముఖ నాగేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు , భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ. పునః ప్రతిష్ఠ మహోత్సవం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామం లో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారి పున ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ నెల శుక్రవారం నుండి ఆదివారం వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి జీవద్వజ పునః ప్రతిష్ఠ ,నూతన గోపుర శిఖర కలశ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకాలు జరగగా శనివారం విగ్రహముల అభిషేక మహోత్సవం జరిగింది. ఉదయం నిత్య పూజా విధులు, వాస్తు పూజ, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం నిర్వహించారు .ఆదివారం ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక సారే పసుపు ,పసుపు ,కుంకుమ గాజులు సమర్పించగా ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ తో పాటు చీఫ్ విప్. పంచుమర్తి అనురాధ, పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నంద 0 అబద్దయ్య, టి టిడి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి ,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ,ఎంపీపీ ఎస్.కె జబీన్. , శ్రీ అనిత, ఉన్న 0 ఝాన్సీ, గూడూరు వెంకటరావు ,వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,పోసాని వెంకట అప్పారావు ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ,కొరటాల సురేష్ ,కొండూరు ముత్తయ్య ,తోటకూర సీతారామయ్య , యే ళ్ల జయలక్ష్మి ,గద్దె వాసు ఆలయ ఈవో కె. సునీల్ కుమార్ ,ట్రస్ట్ దేవ భక్తుని రంగ . ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు. తదనంతరం భక్తులు, ప్రజలు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని అన్నసంతర్పణలో పాల్గొన్నారు.

# వీరత్వానికి మారుపేరు వడ్డే ఓబన్న

## - ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

**గుంటూరు మేజర్ న్యూస్:**

వీరత్వంతో పాటు నమ్మకానికి మారుపేరుగా వడ్డెర జాతి నిలుస్తుందని, అప్పట్లోనే సైన్య దీక్షుడిగా పనిచేసి వడ్డెర జాతి ప్రతినిధిగా , ఆణిముత్యంగా వెలుగొందుతున్న వడ్డే ఓబన్న సేవలను వడ్డెర జాతి మరువరాదని విశ్రాంత డిఐజి, గుంటూరు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ పట్టణము లోని బస్టాండ్ కి దగ్గర్లో కోదాడ నియోజకవర్గంలో ఉన్న వడ్డెర కుల సంఘ నాయకులు ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫర శాఖ మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంతో కలిసి పాల్గొనడం విశేషం.వీరితో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వడ్డెర కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు, కోదాడ నియోజకవర్గంలో ఉన్న వడ్డెర కుల సంఘ నాయకులు,ఆ నియోజకవర్గంలో ఉన్న వడ్డెర కుల సంఘానికి సంబంధించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి దెబ్బతిన్న ఇళ్లకు ఆర్థిక సాయం అందజేత

తాడేపల్లి, మేజర్ న్యూస్:ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లిలోగ్రామ తెలుగు యువత అధ్యక్షులు ఢీకొల్లు చైతన్య రేకుల పెద్ద ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. భారీ గాలివానకు ఇంటి పైన రేకు కప్పు మొత్తం గాలికి ఎగిరిపోవడంతో ఇల్లు పూర్తిగా దెబ్బతింది.అలాగేమోజెస్ చెందిన పశు వుల పాక పూర్తిగా ధ్వంసం అయింది. విషయం తెలుసుకున్న తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ నారా లోకేష్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించి సహాయక చర్యలు చేపట్టి ఢీకొల్లు చైతన్య కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అలాగే మోజస్ కుటుంబానికి నాలుగువేల రూపాయిల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు దొప్పలపూడి జ్యోతి బసు, రాయపూడి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.





# ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

పల్నాడు ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ పంచాయితీ, మున్సిపల్ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ సేవలు అందుబాటులో ఉంటాయన్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు, వేసవి సెలవుల్లో ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు ప్రజలను కోరిన జిల్లా ఎస్పీజిల్లాలోని పోలీసు స్టేషన్ ల పరిధిలోని పంచాయితీ, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వేసవి సెలవుల సందర్భంగా తమ స్వంత ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్మానిటరింగ్ సిస్టం) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు కోరారు.దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ల్ హెచ్ ఎం స్)నుప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లోనే ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి అన్నారు. ఈ (ల్ హెచ్ ఎం స్) ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ వినియోగం వలన ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా పని చేస్తుందన్నారు. పోలీసు స్టేషను పరిధిలోని ప్రజలెవరైనా తాము ఇల్లు విడిచి తమ స్వంత అవసరాలు లేదా పనులు లేదా ఉద్యోగరీత్యా లేదా పండగలకు లేదా ఏదైన ఇతర కారణాల వలన బయట ప్రాంతాలకు వెళు _న్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముందస్తు సమాచారాన్ని అందించినట్లయితే పోలీసులుఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారన్నారు.

**ఎల్.హెచ్.ఎం.ఎస్. వినియోగించే విధానం**

ఇందుకుగాను వారు తమ స్మార్ట్ ఫోనులో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, ఇంటి నుండే తమ పేరు, ఫోను నంబరు, లొకేషన్ వంటి ఇతర వివరాలను, ఎల్.హెచ్.ఎం.ఎ స్.సేవలను ఎప్పటి నుండి ఎప్పటి వరకు పొందాలన్న విషయాలను యాప్ లో నమోదు చేసి, రిక్వెస్ట్ పంపాలన్నారు.రిక్వెస్ట్ పంపిన తరువాత వారి మొబైల్ నంబరుకు ఒక రిజిస్ట్రేషను నంబరు వస్తుందని, ఈ నంబరునే యూజర్ ఐడిగా పొందవచ్చునన్నారు.ఇలా రిక్వెస్ట్ పంపిన తరువాత సంబంధిత పోలీసు స్టేషను నుండి పోలీసులు సదరు ఇంటిని సందర్శించి, సిసి కెమెరా లను ఏర్పాటు చేసి ఆయా ఇండ్ల పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో ఈ యాప్ ను అనుసంధానం చేయడం వలన దొంగతనాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేశించినవెంటనే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేస్తూ, అలారం మ్రోగుతుందన్నారు.దీనితో పోలీసులు అప్రమత్తమై,సంబంధిత పోలీసు స్టేషనుకు సమాచారం అందించి, దొంగతనాలు జరగకుండా సులువుగా నియంత్రించడంతో పాటు, నిందితులను కూడా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవచ్చు అన్నారు.పల్నాడు జిల్లా లోని పోలీసు స్టేషన్ ల పరిధిలోని పంచాయితీ, మున్సిపల్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎల్.హెచ్.ఎం.ఎస్. సేవలనుసద్వినియోగం చేసుకోవచ్చు నన్నారు.పల్నాడు జిల్లాలో నివసించే ప్రజలు ఎప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సొన్నాఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ఉచితంగా వినియోగించు కోవా లని, దొంగతనాల నియంత్రణలో పోలీసులకుసహకరించాలని ప్రజలను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు కోరారు.

# ప్రేరణ, పట్టుదలతో అద్భుతమైన విజయాలు సాధించవచ్చు

## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు మేజర్ న్యూస్ :**
ప్రేరణ, పట్టుదలతో పాటూ కఠోరశ్రమతో అద్భుతమైన విజయాలు సాధించవచ్చని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ లోని తన కార్యాలయంలో పదవ తరగతిలో 600 కి 594 మార్కులు సాధించిన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కుమార్తె ఆళ్ళ యామినీ విద్యాధరిని అయన ప్రత్యేకంగా అభినందించి, స్వీట్లు తినిపించారు. ఉపాధ్యాయుల గైడెన్స్ తీసుకొని పక్కా ప్రణాళికతో చదివితే విజయాలు వాటంతట వచ్చే వశమవుతాయని అయన పేర్కొన్నారు. సృష్టిలో ఎవరికైనా రోజుకి 24 గంటలేనని, ప్రతీ విద్యార్థి సమయం విలువ తెలునుకోవాలని ముందుకు సాగాలన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు, చదువు నుంచి దృష్టి మరల్చే వాటిపై విద్యార్థులు నిరంతరం జాగరూకతతో ఉండాలన్నారు. ఎంతో కష్టపడి చదివిస్తూ



ప్రాణమంతా బిడ్డల మీదే పెట్టుకొని బ్రతికే తల్లితండ్రుల ఆశలకు తగ్గట్టుగా పిల్లలు విద్యలో రాణించాలన్నారు. యామినీ విద్యాధరి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సివిల్ సర్వీసెస్‌కి ఎంపికై ప్రజలకు, సమాజానికి సేవలందించాలని పెమ్మసాని చంద్రశేఖర్ యామినీకి సూచించారు.

# తాడేపల్లిలో గాలివాన బీభత్సం

**తాడేపల్లి,మేజర్ న్యూస్:**
తాడేపల్లి ఆదివారం ఉదయం ఉరుములు మెరుపులు, పిడుగులతో పాటు వచ్చిన పెను గాలి వాన పట్టణంలో బీభత్సం సృష్టించింది. పోలకంపాడులో పేదల ఇల్లు పైకప్పు లేచిపోయాయి. పోతురాజు స్వామి గుడి దగ్గర షేక్ సుభాని ఇంటి రేకులు పగిలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అధికారులు వెంటనే సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. రన్నింగ్ రూమ్





సెంటర్, ముగ్గురోడ్డు, పోలకంపాడు, కొత్తూరు పెద్ద ప్రాంతంలో పెద్ద ఎత్తున రోడ్డు పక్కన ఉన్నచెట్లు నేలకొరిగాయి. బోటు యార్డు దగ్గర పేదల ఇంటి ముందు కు మురుగునీరు వచ్చి చేరింది. ప్రజలు రోడ్డు మీదకు రావాలంటే ఇక్కడ మోకాళ్లు లోతు నీళ్లలో నడవవలసి వచ్చింది. బైపాస్ పెట్రోల్ బంకు దగ్గర గల తాడేపల్లి అండర్ పాస్ వర్షాపు నీటితో నిండిపోయింది. వాహనాల రాకపోకలకు కొద్దిసేపు ఇబ్బంది కలిగింది. ఇక అపార్ట్మెంట్ ఆవాసాల దగ్గర మురుగు పెద్ద ఎత్తున నిలిచిపోయింది. దీనికి వర్షపు నీరు కూడా తోడవడంతో డ్రైనేజీ పొంగిపొర్లి రోడ్డు మీద పాదసారులు నడవడానికి ఇబ్బంది పడ్డారు. గంటపాటు పెను గాలులు, వర్షంతో తాడేపల్లి అతలాకుతల మైంది.

# ముగిసిన సత్రం కమిటీ వివాదం

- జిల్లా ఎస్పీ సమక్షంలో ఇరు కమిటీలతో చర్చలు
- ఇరు వర్గాల ఆమోదం మేరకు డబుల్ హార్స్ అధినేత శ్యామ్ కు నిర్వహణ బాధ్యతలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రం కమిటీ వివాదంపై ఒక ఒప్పందం కుదిరింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చొరవతో సత్రం కమిటీ బాధ్యతలను ఇరు కమిటీలకు ఆమోదమోదం మేరకు ఆర్యవైశ్య ప్రముఖులు, డబుల్ హార్స్ మినపగుళ్ళ సంస్థ అధినేత మునగాల శ్యాంప్రసాద్ ను సత్రం కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించారు. ఆదివారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత కమిటీ సభ్యులు వివరాలను వెల్లడించారు. సత్రం కమిటీ పై గత కొద్ది రోజులుగా వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. నూకల వేణుగోపాలరావు అధ్యక్షులుగా గత కొన్నేళ్లుగా కమిటీ బాధ్యతలు నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల క్రితం ఆ కమిటీ కాలపరిమితి ముగిసిందని ఎన్నిక నిర్వహించాలని పెండేల వెంకట్రావు ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. కమిటీ అధ్యక్షులు నూకల వేణు విదేశాల్లో ఉన్నందున ఆయన వచ్చాక ఎన్నిక నిర్వహిద్దామని కమిటీ కోరింది. ఇందుకు సమ్మతించని పెండేల వెంకట్రావు వర్గం వివాదాస్పద ఘటనల మధ్య ఎన్నిక నిర్వహించి తమ కమిటీ ఎన్నికైనట్లు ప్రకటించింది. అప్పటినుండి రెండు కమిటీల మధ్య సత్రం నిర్వహణపై వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో ఇరు కమిటీలు హైకోర్టు ని ఆశ్రయించించారు. సత్రం కమిటీ సర్వసభ్య సమావేశం సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని రద్దైన కమిటీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను శనివారం రాత్రి ఆశ్రయించారు. సత్రం కమిటీ ఎన్నికపై హైకోర్టు లో విచారణ జరగాల్సి ఉందని, తీర్పు వెలువడే వరకు సమావేశాలు ఏర్పాటు చేయవద్దని ఎస్పీ ఇరు వర్గాలకు సూచించారు. నూతన కమిటీ సభ్యులను ఎస్పీ పిలిపించి వారితోనూ మాట్లాడి వారి ఎన్నిక చెల్లదంటూ తెలిపారు. కమిటీ విషయం హైకోర్టులో ఉన్నందున తీర్పు వెలువడే వరకు సత్రం కార్యనిర్వహణ బాధ్యత ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన వ్యక్తిని ఎంపిక చేసినట్లు నూకల వేణు అధ్యక్షులుగా ఉన్న కమిటీ సభ్యులు వెల్లడించారు.

# చిన్నారులకు భగవద్గీత

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల గ్రామంలోని శ్రీ విమలానంద ఆశ్రమంలో సద్గురు శుభ వేదికలో చిన్నారులకు భగవద్గీత నేర్పేందుకు భారత ట్రస్ట్ సభ్యులు ముందుకు వచ్చారు .భగవద్గీత నేర్పేందుకుగాను శుభవేదిక వద్ద శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 25 నుండి భగవద్గీత చిన్నారులకు విధిగా నేర్పించడం జరుగుతుందని, చిన్నారులతో పాటు పెద్దలు కూడా భగవద్గీతను ఔ పాసనం పట్టేందుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి అధ్యక్షురాలు జంపాల కుసుమ కుమారి, గద్దె శివకుమారి ,జాగృతి భారత ట్రస్ట్ అధ్యక్షులు పి. గణేష్ ,చింతమనేని విజయ్, శారద, ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి మరియు ఈఎన్‌టి వైద్య శిబిరం

**నరసరావుపేట మేజర్ న్యూస్:**
ఈ వైద్య శిబిరంకు ముఖ్య అతిధులుగా నుదురుపాడు గ్రామ సర్పంచ్ గొట్టం చౌడయ్య మరియు గ్రామ గవర్నమెంట్ స్కూల్ హెడ్ మాస్టర్ జి శ్రీనివాసరావుగారు, ఈశ్వర్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరవలి, ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా.షేక్ వశీం మీరా, శంకర కంటి ఆస్పత్రి వైద్యులు డా.షఫాలి, డా.శృతి మరియు ఆడియాలజిస్ట్ డా. ఆదిత్య గారు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ ప్రజలందరికీ ఉపయోగపడాలనే సదుద్దేశంతో ప్రతి యేటా లాగానే ఈ సంవత్సరం కూడా ఈ కంటి వైద్య శిబిరం నిరహించామని దానికి శంకర కంటి ఆసుపత్రి వారు



బాగా సహకరించారని తెలియజేశారు.ఈ మెగా క్యాంపు నందు సుమారు 234 మంది స్త్రీలు 259 మంది పురుషులు మరియు 34 మంది చిన్నపిల్లలు మొత్తం 527 మందికి కంటి పరీక్షలు జరుగగా 184 మంది కంటి శస్త్ర చికిత్సకు అర్హులయ్యారని వీరిని డాక్టరు తెలిపిన తేదీలలో శంకరు కంటి ఆసుపత్రికి పంపుటకు కళాశాల నుండి బస్సు సదుపాయం కలుగజేస్తామని మరియు ఈ రోజు ఒక 50 మందిని శస్త్రచికిత్స నిమిత్తం శంకర కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడం జరిగిందని మరియు ఈఎన్‌టి సమస్యల నిమిత్తం 237 మందికి ఈ వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించడమైనదని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాం డెంట్ శ్రీ షేక్ కరీం మోహిద్దీన్ తెలియజేశారు. ఈ మెగా క్యాంపు ద్వారా గత 9 సంవత్సరాల నుండి షేక్ దాదా సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి పరీక్నలు మరియు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. గత 9 సంవత్సరాలలో సుమారు 2075 మంది ఉచితంగా శంకర్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచిత్సలు చేయించుకున్నారని కంటి పరీక్షల అనంతరం శస్త్రచికిత్సల కొరకు అర్హులైన వారిని కూడా ట్రస్ట్ వారే ఆస్పత్రికి చేర్చి చికిత్స అనంతరం తిరిగి వారి ఊరికి తీసుకు రావడం జరుగుతుంది. మరియు కంటి పరీక్షలకు వచ్చిన వారికి బోజన సదుపాయం కూడా ట్రస్ట్ వారే యేర్పాటు చేస్తారని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్



తెలియజేశారు.ఈ సందర్భంగా డా. షేక్ వశీం మీరా, కన్సల్టెంట్ ఎండోస్కోపీక్ సర్జన్, ఓవైసి హాస్పిటల్ అండ్ రిసెర్చ్ సెంటర్ మాట్లాడుతూ అవగాహన లేమితోనే ఎక్కువ మంది ఈ.ఎన్.టి సమస్యల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకుని, సమస్యలున్న వారు డాక్టరు సలహామేరకు తగిన మెడికేషన్ తీసుకుంటే ఈ.ఎన్.టి సమస్యలను అరికట్టవచ్చునని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈశ్వర్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ గారు, ఎన్.ఎస్.ఎస్ పి ఓ హెచ్ గంగాధర్ , నుదురుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గుఱ్రాల శివయ్య, కోసన నాగరాజు, వేల్పురి నాగరాజు విద్య కమిటీ ఛైర్మన్, కళాశాల అధ్యాపక, అద్యపకేతర సిబ్బంది, కంటి హాస్పిటల్ సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు. అనంతరం, ప్రముఖ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా.షేక్ వశీం మీరా, శంకర కంటి ఆస్పత్రి వైద్యులు డా. షఫాలి, డా.శృతి మరియు ఆడియాలజిస్ట్ డా. ఆదిత్య ని దుశ్శాలువతో సత్కరించడమైనది.

# అమరావతిపై వైసిపి గహణం వీడింది

- ఎమ్మెల్యే గళ్ళా మాధవిలి
- జగన్ మెప్పుకోసం ప్రాకులాడుతున్న అంబటి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అమరావతి పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన గ్రహణం వైసీపీనే అని, అది ఇంకా ఆంధ్ర ప్రజలను వదలలేదని, జగన్ రెడ్డి %ఴ% కో రూపంలో పట్టి పీడిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజలు పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయటానికి కృషి చేసిన నేతలు ప్రజలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి ఇక తిరుగు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలతో స్పష్టమైనది అన్నారు. కనీవిని ఎరుగని రీతిలో అమరావతి పునః ప్రారంభం సభ విజయవంతం చేసి, ఆంధ్రులు తమ ఆకాంక్షను బలంగా చాటి చెప్పారని, దీనిని చూసి వైసిపి నేతల



వెన్నుల్లో వణుకు పుట్టి ఇష్టానుసారం మీడియా ముందు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు అంబటి రాంబాబును ఇంచార్జీ పదవి నుండి తొలగించిన నాటి నుండి భయం పట్టుకుందని, వైసీపీలో తన మనుగడ కోసం, జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం అంబటి రాంబాబు ప్రాకులాడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. గడిచిన 5ఏళ్ల కాలంలో అమరావతిని స్మశానం అని, రైతులను పెయిడ్ ఆర్టిస్టులు అని, అక్రమ కేసులు బనాయించి, మహిళల పట్ల కర్కశంగా వ్యవహరించిన విషయం ప్రజలు ఎవరు మర్చిపోలేదన్నారు. అమరావతి సభకు జగన్ రెడ్డిని ఆహ్వానించిన కూడా రాకుండా ఉండటం ప్రజలను అవమానించట మేనన్నారు. దీనిని కప్పిపుచ్చు కోవడానికి అంబటి రాంబాబు వంటి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే ప్రాంతాల్లో అలజడి సృష్టించాలన్న లక్ష్యంతో పైపులు వంటివి తగబెట్టటం, నేడు శిలాఫలకాలు ధ్వంసం చేయడం వెనుక కుట్ర దాగి ఉందని, దీనికి బాధ్యులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. వైసిపి నేతలు ఎన్ని కుట్రలు చేసిన అమరావతిలో ఒక్క ఇటుక రాయిని కూడా కదిలించలేరని, మీ తీరు మార్చుకోకపోతే వైసిపి నేతల ఇళ్లు,కార్యాలయాలు ప్రజలే ముట్టడిస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.

## వాతావరణంలో విభిన్న మార్పులు : రోణంకి కూర్మనాథ్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. సోమవారం, మంగళవారం రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడేందుకు అవకాశం ఉందన్నారు. ఇవాళ తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా బోట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు.

## రేషన్ ఆటోను పట్టుకున్న చేబ్రోలు పోలీసులు..



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామ పోలీస్ స్టేషన్ పరిధి బ్రాహ్మణ కోడూరు అడ్డరోడ్డు వద్ద ఆదివారం తెల్లవారు జామున రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను చేబ్రోలు పోలీసులు పట్టుకున్నారు.. ఆటో ను స్టేషన్ కు తరలించి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆటో ఎవరిది. ఎక్కడ నుండి తరలిస్తున్నారు. అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఆటోలో రేషన్ బియ్యం సుమారు ఐదు టన్నులు ఉంటుందని అంచనా. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...

## ప్రాంతీయ గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం గుంటూరు లో ఆదివారం సమ్మర్ ఓరెంటేషన్ క్యాంప్ జరిగింది ఈ కార్యక్రమంలో మొత్తం 6 మంది విద్యార్థులు హాజరైనారు అబ్దుల్ రెహమాన్ సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్ పిల్లలకు పువ్వుల యొక్క ప్రాముఖ్యత దానిలోని విడిభాగాలు ఏ విభాగం ఏ విధంగా పనిచేస్తుందో చాలా క్లుప్తంగా పిల్లలకు తెలియజేసినారు తదుపరి పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించే కథలు చెప్పినారు ఈ కార్యక్రమం నందు షేక్ ఖయ్యూం అసిస్టెంట్ లైబ్రరీ అండ్ గ్రేడ్ వన్ మరియు ఏ నాగేశ్వరరావు దయానంద్ సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్ గుంటూరు సిటి రిపోర్టర్ సెల్ : 8125309319 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | జి.బాలాజీ తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. | |